

## వైభవంగా 54 కలశాల పూజ

**అంబాజీపేట, ఆంధ్రప్రభ :** హరిహర సుతుడైన అయ్యప్పస్వామికి 54కలశాల పడిపూజ శనివారం రాత్రి మాచవరంలో అత్యంత వైభవంగా జరిగింది. మైషాల తాతాజీ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ పూజ ఆధ్యాంతం కన్నులపండుగగా జరిపించారు. ముందుగా స్వాములు పేటతుళ్ళి ఆడుతూ మేళతాళాలు, బాణాసంచా కాల్పులతో కలశాలను గ్రామంలో ఊరేగిస్తూ మాచవరంలోని శ్రీరామ ఘాట్ వద్ద ఉన్న అప్పర్ కౌశికకు ఊరేగింపుగా వెళ్ళారు. అక్కడినుండి కలశాలతో జలాలను తీసుకొచ్చి పూజలు చేసారు. పాట బళ్ళ కృష్ణస్వామి పర్యవేక్షణలో వినాయకునికి, సుబ్రహ్మణ్యస్వామికి, కనకదురమ్మకు ప్రత్యేక పూజలు చేయించారు. అయ్యప్పస్వామికి పంచామృతాలు, పుష్పాలతో అభిషేకాన్ని సహస్రనామాలతో అర్చన చేసారు. కృష్ణస్వామి ఆలపించిన భక్తిగీతాల భజన కార్యక్రమం భక్తులను మంత్రముగ్ధుల్ని చేసింది. ఈ పడిపూజలో మాచవరం పరిసర ప్రాంతాల్లో ఉన్న అయ్యప్ప స్వాములు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వారికి ప్రత్యేక పూజలు



**ముమ్మిడివరం, ఆంధ్రప్రభ :** ముమ్మిడివరం మండలం పల్లెపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీక మూడవ శనివారం పురస్కరించుకొని స్వామి వారికి తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించి సంస్కృతి కార్యక్రమం లు తిలకించారు. నూతనంగా నిర్మించబడిన అరుణాచలేశ్వర ఆలయంలో భక్తులు గిరిప్రదక్షిణ చేసి అరుణాచలేశ్వరుని దర్శించుకున్నారు. శనివారం ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఊరేగింపు



**రాజోలు, ఆంధ్రప్రభ :** రాజోలు వేంచేసి ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి గ్రామ ఊరేగింపు శనివారం అత్యంత వైభవంగా జరిగింది. కార్తీక మాస 45 వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన అఖండ ఉత్సవంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అఖండ అన్న సమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ దార్ల పెదబాబు, పాటోజు కవి, పొన్నాడ జేజిబాబు, స్వర్ణకార సంఘాధ్యక్షులు దార్ల బాపూజీ , కడప శ్రీను, కటకం శంకరం,గొల్లపల్లి ప్రసాద్, పట్నాల రాజా తదితరులు పాల్గొన్నారు.

## భేతాళస్వామి అన్నసమారాధన

**అంబాజీపేట, ఆంధ్రప్రభ :** శరన్నవరాత్రి ఉత్సవాల అనంతరం అంబాజీ పేట లోని శ్రీవిజయభేతాళస్వామి ఆలయంవద్ద శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. భేతాళస్వామి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సుమారు ఆరువేలమందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయభేతాళస్వామి వాహన మహోత్సవాన్ని భక్తులు, స్థానికులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, 13పాలేల యువకులు, పెద్దల సహకారంతో ఘనంగా నిర్వహించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబాజీపేట, మాచవరం శ్రీ శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘ సభ్యులు, 13పాలేల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ స్టా గ్రామ్ ద్వారా గంజాయి అమ్మకాలు

**6 గురు సభ్యుల ముఠా అరెస్టు**



**రాజోలు, ఆంధ్రప్రభ :** ఇన్ స్టా గ్రామ్ ద్వారా గ్రూప్ ఏర్పాటు చేసుకుని గంజాయి విక్రమించడంతో పాటు సేవిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠా ను రాజోలు పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం రాజోలు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ టి.వి. నరేష్ కుమార్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఉత్తర్వుల మేరకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రాజోలు సిఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో గంజాయి ముద్దాయిలు రీ - వెజిట్ ప్రోగ్రామ్ లో భాగంగా పాత గంజాయి ముద్దాయి లను పోలీస్ స్టేషన్ కు పిలిచిన కౌన్సిలింగ్ చేస్తున్న తరుణంలో రాజోలు సత్తిరాజు స్వామి వీధిలో ఉంటున్న పాత ముద్దాయి బొండాడ విశాల్ ఇంట్లో గంజాయి ఉన్నట్లు సమాచారం రావడంతో రాజోలు ఎస్ఐ రాజేష్ కుమార్ తమ సిబ్బందితో కలిసి దాడి చేసి గంజాయి వ్యాపారం చేస్తున్న ఆరుగురు ముద్దాయి లతో పాటు అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బొండాడ విశాల్ మలికిపురం మండలం గూడవల్లి పల్లిపాలెం కు చెందిన మామిడిశెట్టి నాగేంద్ర వర్మ నుండి గంజాయి కొని తెచ్చి పేక్ ఇన్ స్టా గ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి కొంత మంది యువకులను సభ్యులుగా చేర్చుకుని గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని సిఐ తెలిపారు. ఈకేసులో ముద్దాయిలు అయిన బొండాడ విశాల్,గూడవల్లి కి చెందిన దొంగ లక్ష్మీ నాగ నరసింహ రావు, చింతలపల్లికి చెందిన ముత్యాల సూర్య కిరణ్, చిక్కాల రవి తేజ,పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సుదర్శనం లక్ష్మీ మురళీధర్, అంతర్వేదిపాలెం కు చెందిన తోటే జాన్ సుభాకర్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

## 10న ఉచిత వైద్య శిబిరం

**అనపర్తి, ఆంధ్రప్రభ :** అనపర్తి మండలం కుతుకులూరులో ఈనెల 10వ తేదీ సోమవారం నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కుతుకులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమల తిరుపతి వెంకటేశ్వరరెడ్డి తండ్రి పులగం సూరారెడ్డి జ్ఞాపకార్థం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10తేదీ ఉదయం 9 గంటల నుంచి ఎల్ వి ప్రసాద్ కంటి వైద్య శిబిరం, అదే విధంగా జనరల్ సర్జన్, గైనకాలజీ, డెంటల్ కి సంబంధించిన సేవలందిస్తారని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వరరెడ్డి ఆర్థిక సౌజన్యంతో రోగులందరికీ కూడా ఉచితంగా మందులు పంపిణీ జరుగుతుందన్నారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులు వైద్య సేవలు పొందాలని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు.







### పాస్ పోర్ట్ పోయినది

కాకినాడజిల్లా, సర్పవరం గ్రామానికి చెందిన పుల్ల క్రాంతి, W/o. మణికిరణ్ అనే నేను 27428841 నెంబర్ గల విశాఖపట్నం పాస్పోర్ట్ కార్యాలయం వారు 16-01-2024 న జారిచేసిన పాస్పోర్ట్ కలిగి ఉన్నాను. నా పాస్పోర్ట్ ను జిరాక్స్ తీయించేందుకు ది. 28-09-2025 తేదీన మాఇంటి నుండి సర్పవరం సెంటర్ వెళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు క్రింద అడ్రస్కు తెలియజేయగలరు.

**పుల్ల క్రాంతి**
W/o. మణికిరణ్, సర్పవరం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడజిల్లా

### సవరణ

ది 7-10- 2025 వ తేదీన ఆంధ్రప్రభ దినపత్రిక ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్ లో ప్రచురితమైన సీనియర్ సివిల్ జడ్జి రాజోలు వారి కోర్టు కు సంబంధించి పబ్లికేషన్ లో ఉదాహరించిన E.P 31/22 నెంబర్ కు ముందు E.A నెంబర్ 64/2025 చేర్చుకుని ముత్యాల పద్మావతి వారి తాలూకు DHR అయిన కేసులో వాయిదా ది.21/11/2025 వ తేదీ అయి ఉంది.అందలి రెస్పాండెంట్స్ అయిన 7 to 10 మరియు 12 రెస్పాండెంట్స్/ ప్రతివాదులు. సదరు వాయిదా తేదీన కోర్టు వారి ముందు హాజరు కావలసిందిగా ఇందు మూలంగా కోరడమైనది.

**వై.ఎస్.ఎస్. అయ్యప్ప నాయుడు**
అడ్వకేట్ , రాజోలు

### ప్రకటన




కీ॥శే॥ **యాండ్ర సీతమ్మ** (లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం వేగివారి పాలెం గ్రామ కాపురస్తుడు యాండ్ర ధర్మారావు తండ్రి: శ్రీరాములు (లేటు) వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తల్లి గారైన యాండ్ర సీతమ్మ (లేటు) భర్త :- శ్రీరాములు ది. 2/1/2000 వ తేదీన మా ఇంటి వద్ద సహజ మరణం పొందారు. వీరి మరణం వేగివారి పాలెం పంచాయతీ కార్యాలయంలో నమోదు కాలేదు. దీనిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్నచో 15 రోజుల లోపు తెలియజేయవలెను.

**యాండ్ర ధర్మారావు,**
తండ్రి: శ్రీరాములు , డోర్ నెంబర్ :-3-189/3, యాండ్ర వారి గ్రూపు,వేగివారి పాలెం, రాజోలు మండలం.

### ప్రకటన




కీ॥శే॥ **కట్ట సోమన్న** (లేటు) గారు

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం డోరునెం. 14-89, తుమ్మలపల్లి గ్రామ కాపురస్తులు కట్ట సోమన్న (లేటు) S/O సూరన్న గారు కుమారుడు కట్ట అబ్బులు వ్రాయించి యిచ్చిన ప్రకటన

నా తండ్రి గారైన కట్ట సోమన్న, తండ్రి : సూరన్న గారు అల్లవరం మండలం, తుమ్మలపల్లి గ్రామంలో మా ఇంటి దగ్గర ది.20.01.2015 సం.రం.లో మరణించినారు. వీరి మరణం నమోదుకాబడలేదు. ఏమైన అభ్యంతరములు వున్న యెడల 10 రోజులలో తెలియజేయగలరు.

**కట్ట అబ్బులు**
తండ్రి : సోమన్న (లేటు), డోర్‌నెం. 14-89 తుమ్మలపల్లి గ్రామం, అల్లవరం మండలం.

### ప్రకటన



కీ॥శే॥ **యాండ్ర శ్రీరాములు** (లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం వేగివారి పాలెం గ్రామ కాపురస్తుడు యాండ్ర ధర్మారావు తండ్రి: శ్రీరాములు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తండ్రి గారైన యాండ్ర శ్రీరాములు (లేటు) తండ్రి :- మునియ్య ది.16 /12 / 2012 వ తేదీన మా ఇంటి వద్ద అనారోగ్యంతో మృతి చెందారు. వీరి మరణం వేగివారి పాలెం పంచాయతీ కార్యాలయంలో నమోదు కాలేదు. దీనిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు ఉన్నచో 15 రోజుల లోపు తెలియజేయవలెను.

**యాండ్ర ధర్మారావు,**
తండ్రి: శ్రీరాములు, డోర్ నెంబర్ :- 3-189/3, యాండ్ర వారి గ్రూపు, వేగివారి పాలెం, రాజోలు మండలం.

## APEX FROZEN FOODS LIMITED

APEX FROZEN FOODS LTD
CIN: L15490AP2012PLC080067,
# 3-160, Panasapadu, Kakinada - 533 005. Andhra Pradesh, India.
Email: cs@apexfrozenfoods.com Website: www.apexfrozenfoods.in

**EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2025**

(₹ In Lakhs except earnings per share basic and diluted)

| S. No. | PARTICULARS | QUARTER ENDED | | | HALF YEAR ENDED | | YEAR ENDED |
|---|---|---|---|---|---|---|---|
| | | 30-09-2025 (Unaudited) | 30-06-2025 (Unaudited) | 30-09-2024 (Unaudited) | 30-09-2025 (Unaudited) | 30-09-2024 (Unaudited) | 31-03-2025 (Audited) |
| 1. | Total Income | 24,463.10 | 26,112.88 | 20,017.89 | 50,575.98 | 38,655.49 | 81,810.46 |
| 2. | Net profit before tax | 1,563.52 | 1,295.45 | (205.35) | 2,858.97 | 299.16 | 560.83 |
| 3. | Net profit after tax | 1,187.23 | 909.86 | (166.97) | 2,097.09 | 213.44 | 387.65 |
| 4. | Total Comprehensive Income for the period [Comprising profit for the period(after tax) and Other Comprehensive Income (after tax)] | 1,187.23 | 909.86 | (166.97) | 2,097.09 | 213.44 | 367.55 |
| 5. | Paid-up equity share capital (Face Value ₹ 10/- each) | 3,125.00 | 3,125.00 | 3,125.00 | 3,125.00 | 3,125.00 | 3,125.00 |
| 6. | Earnings Per Share (of ₹ 10/- each) in ₹ (not annualised) | | | | | | |
| | Basic | 3.80 | 2.91 | (0.53) | 6.71 | 0.68 | 1.24 |
| | Diluted | 3.80 | 2.91 | (0.53) | 6.71 | 0.68 | 1.24 |

**NOTE:**

1. The above is an extract of the detailed format of Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Financial Results are available on the Stock Exchange websites. (www.bseindia.com and www.nseindia.com ) and on Company's website. (www.apexfrozenfoods.in) and can also be accessed by scanning the below QR Code.
2. The said financial results were reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company at their meetings held on 05th November, 2025 and 08th November, 2025 respectively.

For and on behalf of Board of Directors of
APEX FROZEN FOODS LIMITED
Sd/-
*(Karuturi Satyanarayana Murthy)*
Executive Chairman

Place : Kakinada
Date : 08-11-2025